క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

పిడుగురాళ్ల: పట్టణంలోని 220/132/33 కేవీ సబ్‌స్టేషన్ నందు అత్యవసర మరమ్మతుల నిమిత్తం విద్యుత్‌కు శనివారం అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఎం.సైదారావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

మాచవరం: పిడుగురాళ్ల విద్యుత్ సబ్‌స్టేషన్, 33 కేవీ తంగెడ విద్యుత్ లైన్ల అత్యవసర మరమ్మతుల నిమిత్తం నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ మస్తాన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని పిన్నెల్లి, మాచవరం, మోర్జంపాడు, పాతగణేశునిపాడు గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. కావున మండలంలోని ప్రజలు విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

దాచేపల్లి : మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ నాయక్ శుక్రవారం తెలిపారు. మండలంలోని నడికుడి, తంగెడ, మాదినపాడు, పెదగార్లపాడు, శ్రీనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ లైన్లు, ఇతర పనుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

విద్యుత్ విజిలెన్స్ తనిఖీ

పిడుగురాళ్లరూరల్: విద్యుత్ చౌర్యానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.సూర్యప్రకాష్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, పెద అగ్రహారం, పాతగణేశునిపాడు గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు విజిలెన్స్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు గ్రామాల్లో 2,855 సర్వీసులు తనిఖీ చేశామని, అనుమతులు లేకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 121 మందికి రూ.6,02,000 అపరాధ రుసుం విధించామన్నారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడటం నేరమని, విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదు చేయాలనుకుంటే 9440812361 నెంబర్‌కు నేరుగా కానీ, వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ తనిఖీల్లో 38 మంది అధికారులు, 112 మంది సిబ్బంది 37 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో విద్యుత్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.హరిబాబు, డీఈఈలు ఎం.రవికుమార్, ఎ.రవికుమార్, ఎం.బాబ్జి, ఏఈఈలు చంద్రశేఖర్, లక్ష్మీనాయక్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడిగా నరసింహారెడ్డి



దాచేపల్లి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడిగా తంగెడకి చెందిన కాసర్ల నరసింహారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి శుక్రవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని, యువత కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరించి పార్టీ పట్ల ఆకర్షితులయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చెప్పారు.

అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు

వ్యవసాయ శాఖ ఏవో శ్రీనివాస్‌రెడ్డి

పిడుగురాళ్ల: అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఏవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణ, మండలంలోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎప్పటికప్పుడు అమ్మకాలు, విక్రయాలకు సంబంధించిన వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అంతేకాకుండా రైతులు ఎరువులను కొనుగోలు చేసిన వెంటనే రసీదులు పొందాలని సూచించారు. ఎవరైనా అధిక ధరలకు మందులను అమ్మితే సహించేది లేదన్నారు. నకిలీ ఎరువులు, పురుగు మందులను అమ్మితే సహించేది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

బాణసంచా స్వాధీనం

పిడుగురాళ్ల: అనుమతులు లేకుండా దీపావళి మందులను విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ ఎస్ఐ ఎస్.కోటయ్య శుక్రవారం తెలిపారు. పట్టణంలోని జానపాడు రోడ్డులో ఎం.నాగరాజు, సురేంద్ర అనే వ్యక్తులు గృహంలో అనుమతులు లేకుండా దీపావళి టపాసులు విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం రావటంతో దాడులు చేసి టపాసులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వాటి విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోటయ్య తెలిపారు.

రైతులకు ప్రభుత్వం అండ

దాచేపల్లి : రైతులకు ప్రభుత్వం అండగా ఉందని జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం జరిగింది. పంటల ఇన్సూరెన్స్, ఈ కేవైసీపై చర్చించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులు సాగు చేస్తున్న పంటలకు పెట్టుబడి కోసం రైతు భరోసా ద్వారా ఆర్థిక భరోసా కల్పించి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఏవో దొండేటి పాపకుమారి, సభ్యులు కోట కృష్ణ, కర్నాటి సైదారెడ్డి, బొల్లా పెదరామయ్య పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



మా నమ్మకం జగనన్న పోస్టర్‌ను విడుదల చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు



శ్రీరాంపురం తండాలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు, కార్యకర్తలు



మిట్టగుడిపాడులో జరిగిన లబ్ధిని వివరిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి తదితరులు



గన్నవరంలో ఇంటింటి ప్రచారంలో నాయకులు

గురజాల: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధించాలంటే రానున్న ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావాలని వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య అన్నారు. మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలోని సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయ, వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు పాలన చేరువ చేసి సమస్యలకు గ్రామ స్థాయిలోనే సత్వర పరిష్కారం లభించే విధంగా చర్యలు చేపట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. పార్టీలకతీతంగా, కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ ఫణికుమార్ నాయక్, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, సీనియర్ నాయకుడు కావూరి అంజిబాబు, సర్పంచ్ బత్తుల ప్రసాద్, చలవాది నారాయణ, పోట్ల సత్యనారాయణ, పోటు సాంబయ్య, ముక్కంటి, బండ్ల సాంబశివరావు, సెక్రటరీ శివకోటేశ్వరరావు, నారాయణ, వేణు, అనిల్, మణీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకే జగనన్న కావాలి

వెల్దుర్తి: ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా కావాలని మండల పరిషత్ అధ్యక్షులు చింతా శివరామయ్య అన్నారు. శుక్రవారం శ్రీరాంపురం తండాలో గడప గడపకు తిరిగి సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి మాట్లాడారు. సీఎం జగన్ నాలుగురేళ్లలో చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను గడప గడపకు వివరించటం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ అభివృద్ధిని జగనన్న ప్రభుత్వం అభివృద్ధిని పోల్చి చూసి అభివృద్ధి చేసిన వారికి మద్దతివ్వాలని కోరారు. సీఎం జగన్ ప్రజలకు మేలు చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వలంటీర్ల ద్వారా ప్రతి ఇంటి నుంచి లబ్ధిదారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు కోట్ల పాపిరెడ్డి, గ్రామ సర్పంచ్ యేగయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతా ఆదినారాయణ, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్లు బొజ్జా అంజిబాబు, హనుమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రతి ఇంటికి వివరిద్దాం

పిడుగురాళ్లరూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి అందించిన సేవలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రతి ఇంటికి తీసుకొని వెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని మండల అధ్యక్షులు చల్లా పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి అన్నారు. మండలంలోని పందిటివారిపాలెం గ్రామంలోని సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి అందిన సంక్షేమ, అభివృద్ధిని తెలిపే సూచికలను సచివాలయంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సేవలను తీసుకొని వెళ్లాలని అన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలందరు సమష్టిగా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సేవలను, హామీలు ఏ విధంగా నేరవేర్చారో తెలియజేయాలన్నారు. మన గ్రామానికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కృషి వలన డీబీటీ ద్వారా రూ.11,51,08,679 నాన్ డీబీటీ ద్వారా రూ.2,28,10,160 లబ్ధిదారులకు అందించటం జరిగిందని తెలిపారు. గ్రామంలో రూ.2.98 కోట్ల అభివృద్ధి జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు తాటికొండ చిన్న ఆంజనేయులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ భూమిరెడ్డి యల్లారెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ నిమ్మల చంద్రారెడ్డి, ఎంపీటీసీ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ జె.శ్రీనివాస్‌రెడ్డి మండల అగ్రికల్చర్ డైరెక్టర్ బలుగూరి అమర్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే సీఎం జగన్‌కు శ్రీరామ రక్ష

ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

రెంటచింతల: తన సుదీర్ఘ పాదయాత్ర, సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో 98 శాతం అమలుచేస్తూ ప్రవేశపట్టిన సంక్షేమ పథకాలే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శ్రీ రామ రక్ష అని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ అవసరం ఎందుకు అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మిట్టగుడిపాడు గ్రామంలోని గ్రామ సచివాలయం పరిధిలోని ఇంటింటికి ఆమె గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నేతలతో కలిసి వెళ్లి సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఆపు బాబు నాటకం–జగనే మా నమ్మకం అంటూ ప్రచారం చేశారు. గత పాలనలో ప్రజలు పడిన ఇబ్బందులు వివరించి సీఎం జగన్ తన సుపరిపాలనలో ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిని తెలిపి జగనన్నకు మద్దతుగా నిలిచి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ గొట్టం వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, పార్టీ నేతలు గొట్టం భాస్కర్‌రెడ్డి, పేర్ల ముత్తయ్య, ఓర్సు కాశయ్య, వట్టి వెంకటేశ్వరరెడ్డి, పాతపాటి పిచ్చిరెడ్డి, జినుగు గురువులు, మంచి లక్ష్మయ్య, తురకా శ్రీను, మాచవరపు మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ వస్తేనే అభివృద్ధి సాధ్యం

దాచేపల్లి : ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ వస్తేనే ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి సాధ్యపడుతుందని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 8,9,10 వార్డులు, కేసానుపల్లిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రతి గడపలో వెళ్లి ప్రజలతో మాట్లాడి జగన్ అవసరాన్ని వివరించారు. జగన్‌కే మద్దతు ఉంటుందని ప్రజలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, నగర పంచాయతీ మాజీ చైర్మన్ మునగా పున్నారావు, యార్డు మాజీ చైర్మన్ మునగా నిమ్మయ్య, వైస్ చైర్మన్ షేక్ ఖాదర్‌భాషా, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, కౌన్సిలర్ శ్రీరాం పౌలు, ఇన్‌చార్జిలు కొప్పుల రవికుమార్, కందురు తిరుపతి రెడ్డి, మునగా శ్రీనివాసరావు, యర్రంశెట్టి సైదారావు, కొప్పుల కృష్ణ, మర్రెబోయిన మహేష్‌బాబు, దాచేపల్లి సైదారావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న జగనే సీఎంగా మళ్లీ రావాలి

మాచర్ల రూరల్: పేదల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న జగన్ననే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని మండల పార్టీ సీనియర్ నాయకులు బూడిద శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం గన్నవరం గ్రామంలో రెండవ రోజు జగనే సీఎంగా ఎందుకు కావాలి కార్యక్రమంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి ఉన్నతికి కృషి చేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీదేనన్నారు. ఉచిత పంటల బీమా, ఆర్బీకేల ద్వారా రైతన్నలకు సేవలు, ఆరోగ్య శ్రీ, ఫ్యామిలీ డాక్టర్, నాడు–నేడు ద్వారా పాఠశాలలు, వైద్యశాలల అభివృద్ధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మ ఒడి, ఆసరా, చేయూత, పెన్షన్, ఇళ్ల నిర్మాణం అనేక వంటి వినూత్నమైన కార్యక్రమాలను ప్రజలకు అందించి దేశంలోనే ఏపీ ప్రత్యేకత తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు.

ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరాలంటే సీఎంగా జగనే కావాలి



మాట్లాడుతున్న మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి తదితరులు

మాచవరం: రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తూ, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తూ, గ్రామాలు ఆర్థికంగా ఎదిగేలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లలో పాలన సాగిస్తుందని, రాష్ట్రంలో అలాంటి సుభిక్ష పాలన కొనసాగాలంటే మరలా ఏపీకి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి అన్నారు. మండల కేంద్రం మాచవరం సచివాలయం–1 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మంజూరైన నిధుల వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు క్షేత్రస్థాయిలోనే సత్వర సేవలు అందిస్తూ, దేశంలో ఎక్కడాలేని విధంగా నేరుగా ఇంటికే ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయం–1 పరిధిలో పరోక్ష, ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా, సచివాలయ అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా రూ.20 కోట్లు ప్రభుత్వం అందించినట్లు వివరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య మాట్లాడుతూ రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా, కరోనా లాంటి మహమ్మారి ఎదురైనా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయినట్లు చెప్పారు. పలువురు మాట్లాడుతూ గత టీడీపీ పాలన అవినీతి, అక్రమాలు, పక్షపాతంగా జరిగితే, నేడు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కుల, మత, రాజకీయ, వర్గ, పార్టీలకు అతీతంగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు సమన్వయంతో నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించాలని కోరారు. అనంతరం మండపాల సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, అంబేడ్కర్, కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్, జెడ్పీటీసీ శివాయాదవ్, ఎంపీటీసీ సీహెచ్ గురవయ్య, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్, కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జానీ, జీడీసీసీ బ్యాంక్ బోర్డు జిల్లా మెంబర్ అనిల్‌కుమార్, గ్రామ ఇన్‌చార్జి ఆవుల నరసింహారెడ్డి, గ్రామ నాయకులు రామారావు, లైమన్, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జగన్ పరిపాలన స్వర్ణయుగం

- అందుకే రావాలి మళ్లీ జగన్
- ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి




సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్టిక బోర్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన స్వర్ణయుగంగా మారిందని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలో గొల్లపల్లి డొంక ప్రాంతంలో 8,10 వార్డులలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాసు ప్రారంభించారు. ముందుగా గత నాలుగున్నరేళ్లలో ఈ ప్రాంతంలో అభివృద్ధి, సంక్షేమం పట్టిక బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు జగన్ కావాలనే ప్రశ్నకు సమాధానమే ప్రతి ఇంటికి జరిగిన అభివృద్ధి, సంక్షేమమేనన్నారు. గత పాలనలో పెన్షన్, ఇంటి స్థలం ఏది కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి అలసిపోయినా పనులు జరిగేవి కావు, కానీ నేడు వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారుని ఇంటి వద్దకే అందించటం జరుగుతుందన్నారు. పార్టీ, కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. గురజాల నియోజకవర్గంలో కేవలం సంక్షేమానికే రూ.1,500 కోట్లు అందించారని, పిడుగురాళ్ల పట్టణంలో రూ.330 కోట్లు నేరుగా లబ్ధిదారులకు జమ అయ్యాయన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో రూ.900 కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. పిడుగురాళ్లలో తాగునీటి కోసం రూ.120 కోట్లు వెచ్చించి ఇప్పటికే 10 వేల గృహాలకు కనెక్షన్లు ఇవ్వటం జరిగిందని, మరో 8 వేల కనెక్షన్‌లు అందించబోతున్నామన్నారు. టీడీపీ హయాంలో పిడుగురాళ్ల బైపాస్ పది శాతం అయిందని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పూర్తి చేసి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. జానపాడు రోడ్డులోని రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి రూ.52 కోట్లు మంజూరు చేశామని, టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయని, 18 నెలల్లో నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. ప్రజల సొంత ఇంటి కలకు ఇప్పటికే 7 వేల మందికి అందించటం జరిగిందన్నారు. అలాగే హాస్పిటల్, వైద్య కళాశాల రూ.500 కోట్లతో నిర్మాణం జరుగుతుందని తెలిపారు. అలాగే పదవ వార్డులో డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రావటంతో వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు బచ్చేమేస్త్రీ, కౌన్సిలర్లు గుర్రం అప్పిరెడ్డి, షేక్ అబ్దుల్లా, కత్తెరపు వాసుదేవరెడ్డి, అజ్మీర శారద, నంద్యాల అంజనేయులు, ఉన్నం ఆంజనేయులు, మాదాల కిరణ్‌కుమార్, షేక్ సైదావలి, జూలకంటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాలే మాణ్యికరావు, షేక్ జాని, మద్దాలి శివ, నరసింహారావు, సచివాలయ ఇన్‌చార్జి, కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అందుకే మళ్లీ ఆయననే సీఎం చేసి పేదల ఆర్థిక భరోసాకు బాటలు వేద్దామని అన్నారు. జెడ్పీటీసీ సభ్యులు మండ్లి పెద మల్లుస్వామి, జేసీఎస్ కన్వీనర్ శేరెడ్డి వీరారెడ్డి, పోతురెడ్డి కోటిరెడ్డి, సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, కందుల శివారెడ్డి, ఎంపీటీసీ దొండేటి సాంబశివారెడ్డి, పార్టీ నాయకులు ఆరికట్ల చంద్రారెడ్డి, పిన్నెల్లి రామ్మోహనరెడ్డి, తాతిరెడ్డి బ్రహ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఆంజనేయరెడ్డి, గొర్రెల పెంపకం దార్ల జిల్లా యూనియన్ చైర్మన్ బూడిద సైదులు, ఈఓపీఆర్‌డి కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవ సందడి



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు



కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

కారెంపూడి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవ సందడి మొదలైంది. మండలంలోని ఒప్పిచర్ల జెడ్పీ హైస్కూల్‌తో పాటు కారెంపూడి, పెదకొదమగుండ్ల, మిరియాల, చినగార్లపాడు జెడ్పీహైస్కూళ్లలో అలాగే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహిస్తున్నారు. అలాగే క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్, డిబేట్ పోటీలు నిర్వహిస్తున్నారు. చాచా నెహ్రూను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకునే విధంగా ఉండాలనే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బాలల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు హెచ్‌ఎంలు తెలిపారు. బాలల దినోత్సవానికి మూడు రోజుల ముందుగానే క్రీడలతో పాటు వివిధ అంశాలలో ప్రతిభా పోటీలను నిర్వహిస్తున్నామని విజేతలకు బాలల దినోత్సవం రోజు బహుమతులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఒప్పిచర్ల గ్రామానికి చెందిన పిన్నెల్లి వెంకటేశ్వర్లు మాస్టారుతో, వివిధ గ్రామాల పెద్దలు, నాయకులు బాలల దినోత్సవం నాడు విద్యార్థులకు బహుమతులు అందించేందుకు చేయూతను అందిస్తున్నారు.

సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలికి మహిళా సత్తాను చాటుదాం

దుర్గి: పల్నాడు ప్రజల చిరకాల స్వప్నం వరికపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి ఈ నెల 15న హాజరవుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలకాలని పల్నాడు జిల్లా వెలుగు పీడీ బాలునాయక్, ఎంపీపీ సాయిశంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డ్వాక్రా మహిళ సంఘాల సభ్యులతో నిర్వహించిన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలుగు పీడీ బాలు నాయక్ మాట్లాడుతూ డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఋణాలను రద్దు చేసి మహిళా పక్షపాతిగా తన అభిమానాన్ని సీఎం చాటుకున్నారన్నారు. ఎంపీపీ సాయిశంకర్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని సంఘాల మహిళలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం పలికి తమ సత్తాను చాటాలని పేర్కొన్నారు.

కారెంపూడి పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



కారెంపూడి పీహెచ్‌సీని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవి

కారెంపూడి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓం) డాక్టర్ బి రవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాచర్లలో కలెక్టర్ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తూ మార్గంమధ్యలో కారెంపూడి పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కాన్పుల గది, ఆపరేషన్ థియేటర్, వ్యాక్సిన్ నిల్వ గది, వార్డును పరిశీలించారు. బేబీ వార్మర్‌ను పరిశీలించారు. కాన్పుల కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రసవం కోసం వచ్చే మహిళలకు వైద్య సేవలు 24 గంటలు అందుబాటులోఉండాలని ఆదేశించారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దుర్గారావు, సీహెచ్‌ఓలు హర్షవర్ధన్, మల్లయ్య సూపర్‌వైజర్ వెంకట మణి, పద్మ, ఫార్మసిస్ట్ శివశంకర్, ఎల్‌టీ వెంకటలక్ష్మి డీఎంహెచ్‌ఓ అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

మేనేజర్ విశాల్



రెంటచింతల: స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ విశాల్ అన్నారు. శుక్రవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 104 వసంతాలు పూర్తి చేసుకుని 105వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులతో కలిసి కేక్ కట్ చేసి మాట్లాడారు. రైతులకు రుణాలు అందించడంలో బ్యాంక్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. త్వరలో ఖాతాదారులకు అదనపు సేవలు, సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, జడ్డా అంజిరెడ్డి, చేర్రెడ్డి కోటిరెడ్డి, ఉడుముల సీతారామిరెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి మరింతగా కృషి

- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- చింతపల్లిలో వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



పార్టీలో చేరిన చింతపల్లి గ్రామస్తులతో ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్

కారెంపూడి: మండలంలోని చింతపల్లి గ్రామం నుంచి 45 కుటుంబాలకు చెందిన వారు టీడీపీని వీడి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే), వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి (పీవీఆర్)ల సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ పీఆర్కే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు కులమతాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరుతున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు. మేము టీడీపీలో ఉన్నా రైతు భరోసాతో పాటు వివిధ రకాల సంక్షేమ పథకాలు ఎలాంటి పైరవీలు లేకుండా మాకు అందుతున్నాయని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద మనస్సుకు ఇది నిదర్శనమని అందుకే వైఎస్సార్ సీపీలో చేరుతున్నామని, పార్టీ బలోపేతానికి ప్రభుత్వ విప్ రామకృష్ణారెడ్డి నాయకత్వంలో పని చేస్తామని వారు పేర్కొన్నారు. నాయకుడు ఉన్నం నాగేశ్వరరావు, బత్తుల శ్రీను, పొట్లూరి చుక్కయ్య, నన్నెపోగు సోమయ్య, కాపస్తం సత్యనారాయణ, బత్తుల కొండలు, షేక్ మీరా సాహెబ్, ఇరుగుల అంజి, కేతుపల్లి సత్యం, వేల్పుల కోటేశ్వరరావు, తాళ్లపోగు రాంబాబు కుటుంబాలతో పాటు మరో 34 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. మనమందరం వైఎస్సార్‌సీపీ కుటుంబమని కుటుంబ సభ్యుల్లో ఎవరికి కష్టం వచ్చినా ఆదుకుంటానని అండగా ఉంటానని, పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేసి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేద్దామని పీఆర్కే పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీలో కులాలు, మతాలు ప్రస్తావన లేదని అందరిదీ ఒకే కుటుంబమని పేర్కొన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను చేరువ చేసి సకల సౌకర్యాలు కల్పించామని, అలాగే వైద్యాన్ని కూడా పేదల ముంగిటకి తీసుకొచ్చామని చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక ప్రగతికి చేయూతనిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుంటే పేద ప్రజలు మరింత ఆర్థిక ఉన్నతిని సాధిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద వైద్యంతో పరిష్కారం



పిడుగురాళ్ల: దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆయుర్వేద వైద్యం ఎంతో తోడ్పడుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్ తెలిపారు. పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి సందర్భంగా 8వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ జైలాబ్దిన్ హాజరయ్యారు. ఆయుర్వేద వైద్యులు కె.మేఘమాల మాట్లాడుతూ...ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముక్కంటి, డాక్టర్ ఎం.స్వర్ణలత, సినిమా ప్రొడ్యూసర్ జీవీ సుబ్బయ్య, సైదారావు, వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణ, బాబు, ఏఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.